క్లుప్తంగా

బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం

పాన్‌గల్: బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తుందని కొల్లాపూర్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డా.పగిడాల శ్రీనివాసులు అన్నారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని జమ్మాపూర్‌లో పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో గోపాలకృష్ణనాయుడు, రామస్వామి, చంద్రయ్య, సుధాకర్, సత్యానారాయణ, జగదీష్, స్వామి, కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి



పాన్‌గల్: మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రవికుమార్, అన్నారంతండా సర్పంచ్ రంగానాయక్, మాందాపూర్ సర్పంచ్ జయరాములుసాగర్, రామస్వామి, దశరథం, గోపాల్‌రెడ్డి, గోపాల్, రేఖ్యానాయక్, నరేందర్‌గౌడ్, రాము, దర్గయ్య, ప్రేమ్‌నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి: మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకొని చిన్నంబావి మండల కేంద్రంలోని ప్రధానచౌరస్తాలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, విద్యాసాగర్‌రావు, సర్పంచ్ రంజిత్ కుమార్, సురేందర్ సింగ్, బీచుపల్లి యాదవ్, తేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



పాన్‌గల్: మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అండర్ -14, అండర్-17 విభాగంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు గురువారంతో ముగిసినట్లు ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ పేర్కొన్నారు. ఆయా విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో పీఈటీలు ఉమామహేశ్వర్‌రెడ్డి, రంగనాయకమ్మ, ఎండీ కిజర్‌బాబా, వెంకటస్వామి, శ్రీకాంత్, లక్ష్మి పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల విడుదల



వనపర్తి టౌన్: యూఎస్‌పీసీ పిలుపు మేరకు ఈనెల 12వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్లు డీటీఎఫ్ నాయకుడు యోసేపు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవిప్రసాద్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ధర్నా వాల్ పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో కృష్ణయ్య, మద్దిలేటి, శ్రీనివాసులు, శివారెడ్డి, రాజారామ్‌ప్రకాశ్, వెంకటేష్, తిమ్మప్ప, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షలు మంజూరు



వనపర్తి టౌన్: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల భవనానికి మంత్రి నిరంజన్‌రెడ్డి రూ.15లక్షలు మంజూరు చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్, ఆర్టీసీ ఉద్యోగ సంఘం గౌరవాధ్యక్షుడు వాకిటి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు రాంరెడ్డి, సత్యనారాయణ చారి, రాఘవరెడ్డి, శ్రీనివాసులు, అంజయ్య, రామచంద్రారెడ్డి, ఉపేందర్, సత్యనారాయణగౌడ్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

వనపర్తి టౌన్: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 వసంతాలను పూర్తి చేసుకోవడంతో గురువారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయం ఎదుట టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకుడు బక్కన్న జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెన్షన్‌దారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రామన్నగౌడ్, జిల్లా అధ్యక్షుడు రవిప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కార్యదర్శులు వెంకటేష్, తిమ్మప్ప, గంగన్న, వెంకటేష్, తిరుమలేష్, రాము, అయోధ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న సొంతింటి కల

ఆత్మకూర్: రాష్ట్రంలోని పేదల సొంతింటి కలను తీర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, కమిషనర్ నాగరాజు అన్నారు. గురువారం ఆత్మకూర్ మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాలకు చెందిన అర్హులు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు పోటెత్తారు. మీసేవా కేంద్రాల వద్ద ధృవీకరణ పత్రాల కోసం బారులు తీరారు. ఎంపీడీఓ కార్యాలయంలో 1,940 పురపాలిక కార్యాలయంలో 685 కలిపి మొత్తం 2,625 దరఖాస్తులను స్వీకరించారు.



ఆత్మకూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

అమరచింత: పట్టణంలోని ఆయా వార్డుల నుంచి 751 దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ మహామ్మద్ ఖాజా తెలిపారు. అదే విధంగా మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం 754 మంది దరఖాస్తు చేసుకోగా.. మూడు రోజులు కలిపి 944 దరఖాస్తులు వచ్చాయని ఎంపీఓ నరసింహులు తెలిపారు.

4,250 దరఖాస్తులు..

పాన్‌గల్: మండలంలోని 28 పంచాయతీల పరిధిలో ఇప్పటి వరకు 4,250 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. చివరి రోజు 3,470 దరఖాస్తులు వచ్చాయన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఉంటే ఆందోళన చెందొద్దని, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వీపనగండ్లలో 2,311 దరఖాస్తులు..

మండలంలో గృహలక్ష్మి పథకానికి వివిధ గ్రామాల నుంచి 2,311 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ కతలప్ప తెలిపారు. బొల్లారం నుండి 345, గోపల్‌దిన్నె 91, గోవర్ధనగిరి 166, కల్వరాల 329, కొర్లకుంట 63, నాగర్లబండతండా 47, పుల్గర్‌చర్ల 146, రంగవరం 42, సంపత్‌రావుపల్లి 94, సంగినేనిపల్లి 286, తూంకుంట 153, వల్లభాపురం 53, వల్లభాపురంతండా 94, వీపనగండ్ల నుంచి 402 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలో గృహలక్ష్మి పథకానికి 2,980 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీఓ సుదర్శన్ తెలిపారు.

శ్రీరంగాపురం మండలంలో..

మండలంలో గృహలక్ష్మికి 1,092 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ ప్రసన్నకుమారి తెలిపారు.

గోపాల్‌పేట: గృహలక్ష్మి పథకం చివరి తేదీ గురువారంతో ముగుస్తుందన్న ఉద్దేశంతో ప్రజలు గోపాల్‌పేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేందుకు అగచాట్లు పడ్డారు. అధికారులు సైతం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చేవారికి సరిగా వివరించకపోవడంతో ఎంపీడీఓ కార్యాలయం వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది.



అమరచింతలో..



వనపర్తిలో..



శ్రీరంగాపురంలో..

అంగన్‌వాడీ టీచర్ల ఔదార్యం

అమరచింత: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహించి అనారోగ్యంతో మృతి చెందిన మనిషాఫాతిమాకు తమ వంతు సాయం అందిస్తూ అంగన్‌వాడీ టీచర్లు తమ ఔదార్యం చాటుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.20 వేల నగదును గురువారం అందించారు. కార్యక్రమంలో టీచర్లు నాగేంద్రమ్మ, రాధిక, వజ్రమ్మ, బాలేశ్వరి, రేణుక పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం..

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని నాగరాలలో ఇటీవల అనారోగ్యంతో కేశపాగ కురుమూర్తి మృతి చెందాడు. కరుమూర్తితో పాటు 1989–90లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీరంగాపూర్‌లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించి, కురుమూర్తి భార్యకు రూ.70 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఎండీ ఆరీఫ్, రామకృష్ణ, శ్రీనివాసులు, బలరాం, భీసన్న, హనుమంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో ఆర్థికసాయం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కిష్టగిరిలో..

వనపర్తి మండలంలోని కిష్టగిరికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త బోయ ముత్త నాగన్న అనారోగ్యంతో మృతి చెందారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచన మేరకు నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అదించారు. కార్యక్రమంలో మాణిక్యం, ఎంపీటీసీ ధర్మనాయక్, రాము, హేమంత్, నాగరాజు, తిమ్మన్న, ఉపసర్పంచ్ మహేష్, వెంకటయ్య, భగవంతు, అంజి ఉన్నారు.

ఉన్నతంగా రాణించాలి

పెబ్బేరు రూరల్: ఇటీవల వెలువడి సివిల్ పోలీసు ఎస్‌ఐ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులు కిరణ్‌కుమార్, శిరీషను గురువారం కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పట్టణంలో కిష్టారెడ్డిపేటకు చెందిన బుడగ జంగాలకు చెందిన కిరణ్‌కుమార్, తల్లిదండ్రులు తిరుపతమ్మ, బుచన్నను వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులు, అయ్యవారిపల్లికి చెందిన కదిరె శిరీష, భర్త కురుమూర్తిలను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్, వెంకటరత్నం, చంద్రశేఖర్, ఆనంద్ పాల్గొన్నారు.

గోపాల్‌పేట: మండలంలోని ఏదుల గ్రామానికి చెందిన ఎర్రమోని కేశవులు కుమార్తె మహేశ్వరి ఇటీవల ప్రకటించిన ఎస్‌ఐ ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. దీంతో గురువారం అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గువ్వల హుస్సేన్, మాజీ సర్పంచ్ మొగిలి మశన్న, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలి

వనపర్తి టౌన్: జీడీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని గ్రామీణ తపాల ఉద్యోగులు రమేష్, ఆంజనేయులు డిమాండ్ చేశారు. కమలేష్ చంద్ర కమిటీ సూచించిన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని గురువారం జిల్లా కేంద్రంలోని డివిజన్ ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 8 గంటల పని, పెన్షన్, అన్ని ప్రయోజనాలను కల్పించాలరు. గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5లక్షలకు పెంచాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తపాల డివిజన్ ఆఫీస్ అధికారికి అందజేశారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి



ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

పెబ్బేరు రూరల్: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు అన్నారు. కేంద్ర ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రాములుకు అందించారు. రాములు, యాదగిరి, కుమార్, బుచ్చమ్మ, విజయలక్ష్మి, భాగ్యమ్మ, బాలకిష్టమ్మ పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహసీల్దార్ పాండునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దాసు, సునీత, సరస్వతి, అరుణ, ఇందిర, చెన్నమ్మ, లక్ష్మి, రాజశేఖర్, విజయలక్ష్మి, నర్సమ్మ, పాల్గొన్నారు.

ఆత్మకూర్: కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త ఆందోళనల్లో భాగంగా గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయడంతో పాటు కనీస వేతనాల అమలు కోరారు.

బ్యాంక్ లింకేజీ పై అవగాహన

మదనాపురం: మండలం కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో గురువారం మండల సమైక్య అధ్యక్షురాలు రేణుక సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాలకు సంబంధించి బ్యాంకు లింకేజీ ఫుడ్ ప్రాసెస్ గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి శివమ్మ, ఏపీఎం కృష్ణవేణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

పాత పింఛన్ విధానం అమలు చేయాలి

వనపర్తి టౌన్: కొత్త పెన్షన్ విధాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్‌రావు, బౌద్ధారెడ్డి, గౌరవాధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర సంఘ పిలుపు మేరకు ఈనెల 12న జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, శివశంకర్ యాదవ్, ప్రసాద్, శేఖర్, వెంకటేశ్వర్లు, శివారెడ్డి, మద్దిలేటి, రాజేంద్రప్రసాద్, రవికుమార్, సాయి చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

కొత్తకోట: రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆశా వర్కర్స్, మున్సిపల్ కార్మికులను వెంటనే ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత జూనియర్ కళాశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ బాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శివ, కొండన్న, సత్యారెడ్డి, ప్రసాద్, భాగ్యమ్మ, సావిత్రి, మంజుల, సువర్ణ, సంతోష, పుష్ప, బుచ్చమ్మ తదితరులు ఉన్నారు.

మదనాపురం: కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వీడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శారద డిమాండ్ చేశారు. గురువారం మదనాపురం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ అబ్రహంలింకన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అనసూయమ్మ, కార్యదర్శి నీలిమ, కవిత, విజయలక్ష్మి, తారమ్మ, సువర్ణ, గంగ, జ్యోతి, మౌలాన్, రేష్మ, యశోద, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి: ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో మహిళలు, గర్భిణులు, బాలింతలకు వైద్య వసతులతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అందిస్తున్న అంగన్‌వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ



పాన్‌గల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు



మదనాపురంలో..

గురువారం వివిధ గ్రామాల నుంచి వచ్చిన అంగన్‌వాడీ టీచర్లు వీపనగండ్ల తహసీల్దార్ వరలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. హెల్త్ కార్డులతో పాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుగుణాభాయి, గోవిందమ్మ, లక్ష్మీదేవి, పారిజాత, కమల, కృష్ణమ్మ, చిట్టెమ్మ, మహేశ్వరి కోరారు.

పాన్‌గల్: మహా పడావ్ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్, సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి రాము మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఉన్న 40 కోట్ల మంది అసంఘటిత కార్మికులు, ఐదు కోట్ల మంది సంఘటిత, ఉద్యోగ, కార్మిక వర్గాలకు నష్టం చేకూర్చేలా జీఓలను తెస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సుబ్బయ్య, శారద, అలివేలు, వెంకటమ్మ, రాజగౌడ్, శేషయ్య, ధర్మయ్య, సుగ్రీవుడు, నాగన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించిన 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు, కార్పొరేటర్ శక్తులకు ఉపయోగపడే విధంగా నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గం గొంతుపై కత్తిని వేలాడదీసిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో గంధం రాములు, రాజు, భగవంతు, మంజుల, ఉమ, నిర్మల రాణి, చెన్నమ్మ, జ్యోతి, సువర్ణ పాల్గొన్నారు.

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

కొత్తకోట రూరల్: నియోజవర్గంలోని నిరుద్యోగుల సమస్య తీర్చేందుకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన 'ALANNA YUVA UDYOGA APP'ను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో ఎంపీపీ గుంత మౌనికతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వామన్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారు హైదరాబాద్, కర్నూల్ వంటి నగరాలకు వెళ్లి రూ.వేలు ఖర్చు చేస్తున్నారని, నిరుపేదలకు ఇది భారంగా మారిందన్నారు. అలాంటి వారి కోసం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో రూపొందిచిన యాప్‌ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 12న ఉదయం 10గంటలకు అధికారికంగా ఈ యాప్‌ను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, విశ్వేశ్వర్, ఆకుల శ్రీను, భీంరెడ్డి, సాక బాలనారాయణ, కొండారెడ్డి, ప్రశాంత్, శ్రీనివాసులు, శ్రీనివాస్‌జీ, జగన్‌మోహన్‌రెడ్డి, వినోద్‌సాగర్, నెహ్రూ ఉన్నారు.

రైల్వేలైన్ మంజూరుపై హర్షం



గోపాల్‌పేట మండల కేంద్రంలో నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు

గోపాల్‌పేట: వనపర్తి జిల్లా మీదుగా కొత్త రైల్వేలైన్ ఏర్పాటు కోసం బడ్జెట్ కేటాయించడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం గోపాల్‌పేట మండల కేంద్రంలో బాణాసంచా కాల్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఎన్నో సార్లు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినా పనులు ప్రారంభించిన పాపాన పోలేదని విమర్శించారు. కొత్త రైల్వేలైన్ ఏర్పాటు అయితే జిల్లా మరింత అభివృద్ధిలోకి వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వనపర్తి ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వేలైన్ ఏర్పాటు చేయడం కోసం బీజేపీ సంకల్పించిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నారాయణ, రామన్‌గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంలన క్రమబద్ధీకరించాలి

పాన్‌గల్: పీహెచ్‌సీలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యూలర్ చేయాలని కోరుతూ గురువారం పీహెచ్‌సీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడారు. పీహెచ్‌సీలో రెగ్యూలర్ ఏఎన్‌ఎంలతో పాటు విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో సుమిత్రమ్మ, వసంత, నిర్మల, శాంతమ్మ, శైలజ, సరళ, నాగేశ్వరి ఉన్నారు.

వీపనగండ్లలో..

16 ఏళ్లుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో రెండో ఏఎన్‌ఎంగా ప్రజలకు సేవలు అందిస్తున్న తమను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. నూతన ఏఎన్‌ఎంల నియామకం కోసం ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని, ఆ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేసి తక్కువ వేతనంతో ఎన్నో రోజులు పనిచేసిన తమను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఎన్‌ఎంలు డిమాండ్ చేశారు. ఏఎన్‌ఎంలు రాధిక, జయమ్మ, మల్లేశ్వరి, సుజాత, రాజేశ్వరి, సునీత, విద్యావతి కోరారు.

గోపాల్‌పేట: కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక పీహెచ్‌సీలో ఏఎన్‌ఎంలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు లలిత, కృష్ణవేణి, సుమిత్ర, రమాదేవి, లక్ష్మి, అనురాధ, అనసూయ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డీఎంకు సన్మానం

ఖిల్లాఘనపురం: వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్‌ను గురువారం జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, సామాజిక కార్యకర్త కమ్మరి గోపి, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బస్సు పాసులు తీసుకోవడానికి విద్యార్థులు వనపర్తి డిపోకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇబ్బందులను గుర్తించిన డిపో మేనేజర్ నేరుగా మండల కేంద్రానికి వచ్చి విద్యార్థులకు కావలిసిన బస్ పాసులను అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణ్‌నాయక్, రాజశేఖర్, తిరుపతి నాయక్, మునగాల బాబు తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించేస్థాయికి ఎదగాలి : వర్కటం



విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న వర్కటం జగన్నాథరెడ్డి

ఆత్మకూర్: విద్యార్థులు బాగా చదివి దేశం గర్వించేస్థాయికి ఎదగాలని.. పుట్టిన ఊరు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వర్కటం జగన్నాథరెడ్డి ఆకాంక్షించారు. గురువారం మండలంలోని ఆరేపల్లి ప్రభుత్వ పాఠశాలలోని 20 మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు అందజేసి మాట్లాడారు. విద్యార్థినులు పాఠశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో రూ.65 లక్షలతో 600 మందికి ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయాలని సంకల్పించినట్లు వివరించారు.

అడ్డుకున్న ఉపాధ్యాయులు..

కలెక్టర్, జిల్లా విద్యాధికారి అనుమతి తీసుకున్న తర్వాతే సైకిళ్లు పంపిణీ చేయాలంటూ ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని అడ్డుకోగా గ్రామస్తులు తిరగబడ్డారు. సొంత నిధులతో సైకిళ్లు కొనుగోలు చేసి పేద విద్యార్థులకు అందజేస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. మక్తల్‌లో పంపిణీ చేస్తే అక్కడి ఉపాధ్యాయులు అభినందించారని.. ఇక్కడ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వర్కటం అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలకు దూరంగా గ్రామ పెద్దల సమక్షంలో సైకిళ్లను పంపిణీ చేశారు.

మహిళ అదృశ్యం: కేసు నమోదు

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని అంకూర్‌కు చెందిన వాకిటి శివమ్మ ఐదు రోజులుగా కనబడడం లేదని భర్త వాకిటి వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగన్న తెలిపారు. వాకిటి వెంకటయ్యకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య భాగ్యమ్మ, రెండో భార్య శివమ్మ. శివమ్మ తొమ్మిది నెలల కొడుకును తీసుకొని ఈ నెల 5న తల్లి గారి ఇంటికి గోపాల్‌పేట మండలంలోని బుద్దారం వెళ్తున్నానని ఇంటి వెళ్లింది. వెంకటయ్య బుద్దారంలో ఉన్న బావమరిదికి ఫోను చేసి అడుగగా తన అక్క ఇక్కడికి రాలేదని చెప్పారు. దీంతో గురువారం భర్త వాకిటి వెంకటయ్య స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్‌ఐ తెలిపారు.

సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర



కంభాళాపురం తండాలో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

పెబ్బేరు రూరల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీరంగాపురం మండలంలోని కంభాళాపురం పెద్ద తండాలో బుధవారం రాత్రి ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్‌యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పల్లె నిద్ర చేశారు. తండాలో తిరుగుతూ గిరిజనులతో మాట్లాడి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలో ఏ గడపను తాకిన వారి నోటి నుంచి సమస్యలు తప్ప అభివృద్ధి, సంక్షేమం గురించి వినపడలేదని అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యే నిధులు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములుయాదవ్, ఎంపిటీసీ ఎల్లస్వామి, గంగాదర్, అశోక్‌రెడ్డి, గోవిందు, స్వామి, వెంకటేష్, బాలరాజు, శివ పాల్గొన్నారు.

అమరచింత: అసమర్థ ప్రభుత్వాలను సాగనంపుదాం అని, ప్రజలందరూ కలిసికట్టుగా తమ వ్యతిరేకతను చూపేందుకు సిద్ధంగా ఉన్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ అన్నారు. ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రనాయక్ తండాలో బుధవారం రాత్రి తండా నిద్ర అనంతరం గురువారం తెల్లవారుజామున అక్కడి లంబాడీలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, అయూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, తౌఫిక్, పోసిరిగారి విష్ణు, హన్మంతు నాయక్, నాగునాయక్ పాల్గొన్నారు.

